ఎంపీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు
- కలెక్టర్ హేమంత్ బోర్కడే
- కలెక్టరేట్‌లో అధికారులు, పార్టీల ప్రతినిధులతో సమావేశం
- పరీక్షపై చర్చలో తల్లిదండ్రులు, టీచర్లకు అవగాహన

కుమ్రంభీం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఆసిఫాబాద్,ఫిబ్రవరి 27: త్వరలోనే జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు కలెక్టర్ హేమంత్ బోర్కడే పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా సవరణ, ఎంపీ ఎన్నికల ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత పరిశీలన పూర్తయినట్లు వివరించారు. ర్యాండమైజేషన్ ప్రకారం మాక్ పోలింగ్ జరిగిందని, ఓటరు జాబితాపై ఏదైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. జిల్లాలో ప్రజల సౌకర్యార్థం అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఈసీ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులు రాకుం డా సెక్టార్ అధికారులను నియమించి శిక్షణ ఇవ్వను న్నట్లు వివరించారు. ఎన్నికల విభా గం అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధు లు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి చేయొద్దు

తల్లిదండ్రులు తమ ఆశయాల కోసం పిల్లలపై ఒత్తిడి చేయవద్దని, వారి ప్రతిభ ఆధారంగా ముందుకెళ్లేలా ప్రోత్సహించాలని కలెక్టర్ హేమంత్ బోర్కడే సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ సహకారంతో జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షపై చర్చలో జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ రాష్ట్ర బాధ్యులు దేవయ్యతో కలిసి కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేలా తీర్చిదిద్దాలని సూచించారు. పరీక్షల టైంలో తల్లిదండ్రులు విద్యార్థుల ఆరోగ్య, మానసిక స్థితిగతులను పర్యవేక్షించాలని, ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాలని సూచించారు. అనంతరం బాలల హక్కులపై దేవయ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈవో అశోక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ ఉన్నారు.

పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

ప్రతి ఒక్కరూ డబ్బును పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని కలెక్టర్ హేమంత్ బోర్కడే సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మార్చి 2 దాకా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపు చేసే రూపాయి కుటుంబానికి భరోసానిస్తుందని చెప్పారు. బ్యాంకు ఖాతా నిర్వహణ, ఆర్థిక లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును కౌటాల మండలం ముత్యంపేటకు చెందిన ఆడే మంజులకు అందజేశారు. ఇక్కడ లీడ్ బ్యాంక్ మేనేజర్ హన్మంత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముత్యంపేట శాఖ మేనేజర్ అజేష్ కుమార్ ఉన్నారు.

‘పల్స్ పోలియో’ విజయవంతం చేయాలి

కెరమెరి, ఫిబ్రవరి 27: 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాలని కెరమెరి సీహెచ్‌వో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 నుంచి నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. మండలంలో మొత్తం 3,917 మంది పిల్లల కోసం 6రూట్‌లలో 34 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ హెచ్‌వీ లక్ష్మీకాంత, ఫార్మసిస్ట్ ఖలీల్ హుస్సేనీ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి,ఫిబ్రవరి 27: 3నుండి 5వతేది వరకు నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తిర్యాణి వైద్యాధికారి పాగిడి హర్షవర్ధన్ తెలిపారు. మండలంలోని గిన్నేధరి పీహెచ్‌సీ పరిదిలో 1302, తిర్యాణిలో 982, రొంపల్లి పీహెచ్‌సీలో 859 చొప్పున మొత్తం 3,143 మంది ఐదేళ్ల లోపు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు.

ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

కెరమెరి, ఫిబ్రవరి 27: పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం అని వారికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలనే ఉద్దేశంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాని ప్రవేశపెట్టిందని ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి అన్నారు. మంగళవారం తహసీల్దార్ దత్తు ప్రసాద రావు, డిప్యూటీ తహసీల్దార్ గోడం సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ సయ్యద్ అబూల్ కలాంతో కలిసి లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇఫ్తేకర్ అహ్మద్, నాయకులు రాథోడ్ ఉత్తం నాయక్, షేక్ యూనుస్, రాంచందర్ ఉన్నారు.

గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలి

వాంకిడి,ఫిబ్రవరి 27 : గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలని ఎంపీడీవో వీవీ, వరలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని ఇంధాని, లెండిగూడ, సరాండీ గ్రామ పంచాయతీలలో నర్సరీ పనులను పరిశీలించి మొక్కలకు ప్రతిరోజు నీళ్లు పట్టాలని, నర్సరీల్లో పైకప్పుగా గ్రీన్ గార్డులను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఇంధానిలోని అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. అనంతరం లెండిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జీపీ రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ఇంటి పన్నులను వసూలు చేయాలని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అదే విధంగా ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి, గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో శ్రావణ్,గ్రామపంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

హత్య కేసులో ఒకరి రిమాండ్

రిమాండ్ చేసిన నిందితుడు రవిని చూపిస్తున్న సీఐ నాగరాజు

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 27 : ప్రేమించిన యువతిని హత్య చేసిన కేసులో మంగళవారం ఒకరిని రిమాండ్ చేసినట్లు సీఐ నాగరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గుండెపల్లికి చెందిన తలండి నిర్మల ఇంట్లో నుంచి శుక్రవారం అదృశ్యమై గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో శవమై తేలింది. మృతురాలి తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా చింతలమానపల్లి మండలం కోయపల్లికి చెందిన కొమురం రవికుమార్ మృతురాలితో సంవత్సరం కాలంగా ప్రేమలో ఉన్నట్లు తేలింది. శుక్రవారం నిందితుడు గుండెపల్లికి రాగా నిర్మల ఫోన్లో మాట్లాడుతుండడం గమనించాడు. ఎవరితో మాట్లాడుతున్నావని అనుమానంతో గొడవకు దిగాడు. మాటామాటా పెరగడంతో దగ్గరలో ఉన్న కర్రను తీసుకొని దాడి చేశాడు. స్పృహ తప్పిన యువతిని దగ్గర్లో ఉన్న వ్యవసాయ బావిలో పడేసి వెళ్లిపోయాడు. కుటుంబీకులు యువతి ఆచూకీ కోసం వెతుకుతుండా వ్యవసాయ బావి సమీపంలో రక్తపు మరకలు, చెప్పులు కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. తండ్రి నారాయణ ఫిర్యాదుతో పోలీసులు పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసి కేసు నమోదు నమోదు చేశారు. మంగళవారం ఎల్కపల్లి సమీపంలో నిందితుడిని అదుపులో తీసుకొని విచారించగా అనుమానంతో హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి సెల్‌ఫోన్ దాడికి ఉపయోగించిన కర్రను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు సీఐ నాగరాజు, ఎస్సై కొమురయ్య తెలిపారు.

అడిగినంత ఇవ్వనందునే కక్ష సాధింపు చర్యలు

సాయి బాలాజీ రైస్‌మిల్లు యజమానులు

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 27 : ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు శ్రీనివాస్, రాజ్‌కుమార్ తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వెంకట్రావ్‌పేట్‌లోని సాయి బాలాజీ రైస్‌మిల్లు యజమానులు శివకుమార్, మనీశ్ ఆరోపించారు. మంగళవారం మండలకేంద్రం లోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు శ్రీనివాస్, రాజ్‌కు మార్ రూ. 2.40 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని, అందుకు తాము రూ. 80 వేలు మాత్రమే ఇచ్చామని, అడిగినంత ఇవ్వనందునే కక్షగట్టి తాళాలు పగుల గొట్టి తనిఖీలు చేశారని, వరిధాన్యం లేదని ఆరోపించడం సరికాద న్నారు. తమ మిల్లుకు ఈ నెల 15 నుంచి 22వ తేదీ వరకు సెలవులు ప్రకటించుకొని నోటీసు బోర్డుపై అంటించినా తాళాలు పగలగొట్టి తని ఖీలు నిర్వహించడం సరికాదని, అధికారుల తీరుతో తమకు నష్టం జర గడమేగాక పరువు కూడా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై న్యాయపరంగా పోరాడుతామని వెల్లండించారు. జిల్లాలో ఏ రైస్ మిల్లు లో జరగని తనిఖీలు.. తమ మిల్లులోనే ఎందుకు నిర్వహించారని, దీనిని బట్టి తమపై కక్షగట్టినట్లు స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

నర్సరీల పరిశీలన

దహెగాం, ఫిబ్రవరి27 : హరిత హారం నర్సరీల నిర్వహనలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని ఎంపీడీవో రాజేందర్ అన్నారు. మంగళవారం హత్తిని గ్రామంలోని హరిత హారం నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలకు ప్రతి రోజు నీళ్లు పట్టాలని సూచించారు. అదేవిదంగా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి పనుల్లో నాణ్యతను పాటించాలని సూచించారు.

శ్రీవాసవి రైస్ మిల్లులో తనిఖీలు

దహెగాం-రైస్ మిల్లులో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్,ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు

దహెగాం,ఫిబ్రవరి27 : మండల కేంద్రంలోని శ్రీవాసవి మాడ్రన్ రైస్ మిల్లులో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తహసీల్దార్ దినేష్‌చంద్ర ఆధ్వర్యంలో ఖరీఫ్, రబీ సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం నిల్వలను పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ తమ వద్ద ఉన్న నివేదిక ప్రకారం 26,850బస్తాలు ఉండాలని, ఆ మేరకు నిల్వలు ఉన్నాయన్నారు. జిల్లాలోని పలు రైస్ మిల్లుల్లో సీఎంఆర్ నిల్వలకు సంబంధించి అవకతవకలు జరిగాయని, అందులో భాగంగానే తనిఖీలు చేపడుతున్నామన్నారు.

బియ్యంపై పూర్తి నివేదిక ఇవ్వాలి

అధికారులు తనిఖీలు చేపడుతున్న నేపథ్యంలో లారీల్లో తీసుకొచ్చిన బియ్యంపై పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలని ఎన్స్‌ఫోర్స్‌మెంట్ డీటీలు శ్రామ్‌లాల్, శ్రీనివాస్, విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ తహసీల్దార్ దినేష్‌చంద్ర అన్నారు. తనిఖీలు చేపడుతున్న సమయంలో ఓ లారీ లోడుతో అక్కడికి చేరుకోగా, అందులోని బియ్యం, వే-బిల్‌ను పరిశీలించారు. అందులో 36టన్నుల బియ్యం ఉన్న ట్లు పేర్కొన్నారు. సీఎంఆర్ బియ్యంలో ఏమైనా అవకతవకలుంటే.. సరిచేయడానికి తీసుకవచ్చారా లేక.. వ్యాపారం కోసం తీసుకొచ్చారా అన్న అంశాలపై విచారణ జరిపి నివేదిక అందిచాలని సిబ్బందికి సూచించారు. అధికారులు అనిల్‌కుమార్, ప్రశాంత్‌రావు ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 27 : జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా జిల్లాలో ఒప్పంద, పొరుగు సేవల ప్రాతిపదికన ఖాళీలుగా ఉన్న పోస్టుల నియా మకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి తుకారాం మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. జిల్లాలో 64 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన అభ్యర్థులు www. asifabad.t elangana.gov.inలో సంప్రదించాలని సూచించారు. దరఖాస్తు ధ్రువపత్రాల జిరాక్స్‌లను మార్చి 11వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీలను విజయవంతం చేయాలి

గోడ ప్రతులను విడుదల చేస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు

తిర్యాణి,ఫిబ్రవరి27: ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 3న బెల్లంపల్లి పట్టణంలో స్కై జిమ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బాడీ బిల్డింగ్ పోటీలను విజయవంతం చేయాలని క్రీడల నిర్వాహణ కమిటీ సభ్యులు పన్నాల సదానందం, పంగిడిమాధర పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ కోరారు. మండల కేంద్రంలోని కుమ్రంభీం చౌరస్తాలో మంగళవారం జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జవ్వాజీ అనీల్ గౌడ్ గోడప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, ఆదివాసీ ఉద్యమ నాయకుడు పెందోర్ ధర్ము, క్రీడల నిర్వాహణ కమిటీ సభ్యులు బాలు, నాగేశ్, ఆయా గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ విమలాబాయి

వాంకిడి, ఫిబ్రవరి 27 : మండలంలోని లక్ష్మినగర్‌కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఎంపీపీ ముండే విమలాబాయి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి ఐక్యమత్యంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ జబోరె పెంటు, బీఆర్‌ఎస్ మండల నాయకులు దీపక్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

‘పీఎం కిసాన్ సమ్మాన్ నిధిపై’ అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో రామకృష్ణ, ఏఈవో రోహిని

కాగజ్‌నగర్ ఎస్పీయం కాలనీ, ఫిబ్రవరి 27: కాగజ్‌నగర్ మండలంలోని ఈజ్‌గాం, ఆరేగూడెం గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారులు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం పై పర్యటించి రైతులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 16వ విడత డబ్బులను త్వరలో ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయనుందని, కావున ప్రతి ఒక్క రైతు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని, లేని యెడల పథకం డబ్బులు రైతుల ఖాతాలో జామ కావని తెలిపారు. కాగజ్‌నగర్ మండలంలో ఇంకా 492 మంది రైతులు ఈ-కేవైసీ చేసుకోవలసి ఉందని, కావున ఏఈఓ వద్ద కాని మీసేవ సెంటర్ నందు ఈ-కేవైసీ చేసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రోహిని, ఎంపీటీసీ కుమార్, రైతులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తిర్యాణి,ఫిబ్రవరి 27: ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు చేయుతనందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గడలపల్లి ఎంపీటీసీ,బీజేపీ జిల్లా నాయకులు సార రమేశ్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ పథకం ద్వారా అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రూ.10లక్షల వరకు ఆర్థిక సహాయం బ్యాంకు ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ బీజేపీ నాయకులు కర్రెత బాస్కర్, సుభాష్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

టీయూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గేడం జనార్దన్

సమావేశంలో మాట్లాడుతున్న టీయూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గేడం జనార్దన్

తిర్యాణి,ఫిబ్రవరి 27: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పర్చాలని టీయూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గేడం జనార్దన్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని కుమ్రంభీం కమ్యూనిటీ హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఆర్సీ ఫిట్మెంట్ విడుదల చేస్తామని, పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యడల నిలదీత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక్కడ టీయూటీఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు ఆత్రం దేవ్ షా, అధ్యక్షుడు బొమ్మెన భరత్ చంద్ర యాద వ్, ప్రధాన కార్యదర్శి కోట్నాక ప్రవీణ్ కు మార్, కోశాధికారి ఆత్ర సందీప్ కుమార్, స హధ్యక్షులు శ్రీలత ఉన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

కౌటాల పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ సురేశ్ కుమార్

- గ్రామాల్లో నిఘా పెంచాలి
- ఎస్పీ సురేశ్ కుమార్

కౌటాల, ఫిబ్రవరి 27: పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ కె సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలో నిఘా పెంచాలన్నారు. అవసరమైనా ప్రతి చోట తప్పకుడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారక్, టెక్నికల్ గదులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ కరుణాకర్, సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ మధుకర్ పోలీసు సిబ్బంది ఉన్నారు...

రూమ్ టూ రీడ్’తో ఉపయోగం

రెబ్బెన, ఫిబ్రవరి 27: రూమ్ టూ రీడ్‌తో విద్యార్థులకు చాలా ఉపయోగాలు ఉన్నాయని లేతన్‌గూడ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం దొడ్డిపట్ల రవికుమార్ పేర్కొన్నారు. లేతన్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ అం దించిన కథల పుస్తకాలు ఉపయోగించి పిల్లలతో చదివించి వారికి అర్థం అయ్యాక ప్రశ్నలు అడిగారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ దే వేందర్, ఉపాధ్యాయుడు సాయికృష్ణ ఉన్నారు.

వేలం ద్వారా రూ.3.53లక్షల ఆదాయం

రెబ్బెన, ఫిబ్రవరి 27: మండలంలోని నంబాల శ్రీ ప్రసన్న పరమేశ్వరాలయం శివాలయం అవరణలో మంగళవారం నిర్వహించిన జాతర వేలం ద్వారా రూ.3.53లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటి తెలిపారు. కొబ్బరికాయలు 60 వేలు, సైకిల్ స్టాండ్ 98వేలు, ప్లాట్లు లక్ష, లడ్డు ప్రసాదం 55వేలు, సంవత్సర దుకాణం 40 వేలు వేలం పాట ద్వారా వచ్చినట్లు పేర్కొన్నారు.

నేడు మండల సమావేశం

చింతలమానేపల్లి ,ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నటుల ఎంపీడీఓ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చెత్త పేరుకుపోయినా పట్టించుకోరా..?

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు కేశవ్ మాదిగ

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు

కాగజ్‌నగర్ ఎస్పీయం కాలనీ, ఫిబ్రవరి 27: కాగజ్‌నగర్ పట్టణంలోని విజయ బస్తీలో గల డా.బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మంగళవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు కేశవ్ మాదిగ, స్థానిక నాయకులతో సందర్శించడం జరిగింది. అక్కడి పరిసరాలు అంతా చెత్తాచెదారం పేరుకు పోయి ఉండడం చూసి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంబంధిత మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి విగ్రహం పరిసర ప్రాంతాలని శుభ్రం చేయాలని, స్థానిక ఎమ్మెల్యే విగ్రహం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఆర్‌ఓ ముల్కల సుభాష్, జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు లింగన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రతినిధి రేగుంట మహేష్, ప్రధాన కార్యదర్శి కంబాల రమేష్, జిల్లా నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కౌటాల: పాఠశాల వార్షికోత్సవంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

వార్షికోత్సవ హంగామా

కౌటాల, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని ఇన్‌ఫంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్షికోత్సవం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మేత్రాసనం బిషప్ ప్రిన్స్ ఆంటోని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ప్రిన్సిపాల్ టోం థోమస్ , కౌటాల సిఐ సాదిక్ పాషా, ఎస్ఐ ఎన్ మధుకర్, సెయింట్ ఆన్స్ చర్చి ఫాదర్ సిజో పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రెబ్బెన, ఫిబ్రవరి 27: శ్రీ ప్రసన్న పరమేశ్వరాలయంలో మంగళవారం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆలయ కమిటి తెలిపింది. ఛైర్మన్ అడే వేణు, వైస్ ఛైర్మన్‌లుగా బక్క అనంద్, గాందార్ల శంకర్, ప్రధాన కార్యదర్శి పూదరి తిరుపతి, కోశాధికారి మాసాడి జగన్, సభ్యులుగా ఇంగు సాయికుమార్, కోవ్వూరి శ్రీకాంత్, అంగల తిరుపతి, ఉప్పులేటి మల్లేశ్, పుప్పాల కమలాకర్, చెన్న సాయికుమార్, ఇందూరి హరికృష్ణ, ఆకుల సాయికిరణ్, పెండియాల హరీశ్, దెబ్బటి సాయి, పూదరి నరేశ్, మారుముఖం సాయిలను ఎన్నుకున్నారు.

ఆలయ వార్షికోత్సవానికి ఆహ్వానం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 27: 29 నుండి మార్చి 1 వ తేదీ వరకు వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో నిర్వహించే శ్రీ సద్గురు పులాజీ బాబా ఆలయ పదోవార్షికోత్సవ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు డివైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, గొడిసెల కార్తిక్, కేవీపీస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్‌లను ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాందార పోచయ్య, మధుకర్, మారుతి, మొండి, పోచయ్య, సతీష్ ఉన్నారు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677